తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

వరంగల్ సంపుటి : 2 సంచిక : 227 బుధవారం 08 - 01 - 2025 పేజిలు : 08 వెల : 5
www.telanganamuchatlu.in

# మగాడివైతే రా..



హైదరాబాద్, జనవరి 07: సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి మగాడైతే.. తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో లైవ్ డిబేట్‌కు సిద్ధమవ్వాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఫార్ములా ఈ రేస్ కేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరుగలేదని కేటీఆర్ మరోసారి ఉద్ఘాటించారు. ఏ విచారణను ఎదుర్కోవటానికైనా తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అసలు సినిమా ముందుందని అన్నారు. కాంట్రాక్టర్ మంత్రి పొంగులేటి.. బ్రోకర్ ముఖ్యమంత్రి రేవంత్.. అంటూ పరుష వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు కేటీఆర్. కొత్తగా మంత్రి అయిన పొంగులేటి ఎగిరెగిరి పడుతున్నాడంటూ చురకలంటించారు. మంత్రి పొంగులేటి ఎవరెవరి భూములు గుంజుకుంటున్నాడో అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. సీఎం రేవంత్ బ్రోమర్ కాబట్టే.. ఆయనకు అందరూ అవినీతి పరులుగా కన్పిస్తున్నారంటూ విమర్శించారు. సీఎం రేవంత్ పుట్టుకతో వచ్చిన బుద్ధి పోవట్లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. న్యాయవాదుల సమక్షంలో విచారణ జరపాలని హైకోర్టును ఆశ్రయిస్తానని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగపరంగా చట్టపరంగా రక్షణ కల్పించాలని కోరితే తప్పేంటి? అని మాజీ మంత్రి ప్రశ్నించారు. జనవరి 9న ఏసీబీ, 16న ఈడీ విచారణకు సహకరిస్తానని అన్నారు. రేవంత్ ప్రాధాన్యత ఫార్ములా అయితే.. మా ప్రాధాన్యత ఫార్మర్స్ అని వ్యాఖ్యానించారు. రైతుభరోసా డైవర్షన్ కోసమే అక్రమ కేసులు పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారంటీలు అమలు చేసేవరకు రేవంత్‌ను వదలిపెట్టేదే లేదన్నారు. మంత్రులు న్యాయమూర్తులు అయిపోయి తీర్పులు చెప్తున్నారని విమర్శించారు. ఈ కార్ రేసులో అరపైసా కూడా అవినీతి జరగలేదని మరోసారి ఉద్ఘాటించారు కేటీఆర్. ప్రపంచంలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దానని అన్నారు. నాపై పెట్టిన కేసు అక్రమమని.. రాజకీయ కక్ష సాధింపు 2లో

# తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..



హైదరాబాద్, జనవరి 07: హైడ్రా విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. మంగళవారం నాడు కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసింది. ఈ మేరకు తెలంగాన హెూం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ఎవరైనా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే వారిపై హైడ్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. దాని ఆధారంగా హైడ్రా పోలీసులు కేసు నమోదు చేయనున్నారు. ఈ మేరకు ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బుద్ధభవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు హెూంశాఖ ఉత్తర్వుల్లో ప్రకటించారు. స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఏసీపీ స్థాయి అధికారి ఉండనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్‌కి కావాల్సిన పోలీస్ సిబ్బందిని కేటాయించాలంటూ రాష్ట్ర డీజీపీకి హెూంశాఖ ఆదేశాలు జారీ చేసింది. బతుకమ్మకుంటపై హైడ్రాకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. బతుకమ్మ కుంట స్థలం తమదంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఇవాళ హైకోర్టు ఇచ్చిన ఫైనల్ జడ్జిమెంట్‌లో బతుకమ్మ కుంటను.. కుంటగానే గుర్తించింది. బతుకమ్మ కుంట చెరువు పునరుద్ధరణలో హైడ్రా చర్యలు సక్రమమేనంటూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుతో హైడ్రాకు మరింత జోష్ వచ్చింది. త్వరలో చెరువు పునరుద్ధరణకు హైడ్రా చర్యయలు చేపట్టనుంది. 1962 లెక్కల ప్రకారం మొత్తం 14 ఎకరాల 6 గుంటల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట ఉంది. తాజా సర్వే ప్రకారం అక్కడ 5 ఎకరాల 15 గుంటల భూమి మాత్రమే మిగిలి ఉంది. ప్రభుత్వం తరఫున సంబంధిత పత్రాలను కోర్టుకు సమర్పించి.. అనుకూలమైన తీర్పు రావడంలో హైడ్రా కృషి చేసింది. ఈ నేపథ్యంలో హైడ్రా లీగల్ బృందంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులను కమిషనర్ రంగనాథ్ సన్మానించారు.

# అరెస్ట్ చేస్తే చేసుకోండి..
# భయపడేది లేదు



హైదరాబాద్, జనవరి 7: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీనిపై మాజీమంత్రి హరీష్‌రావు స్పందిస్తూ.. హైకోర్టు ఆర్డర్ కాపీ వచ్చాక సుప్రీం కోర్టుకు వెళ్ళే అంశంపై నిర్ణయిస్తామన్నారు. తదితర ఏం చేయాలనే దానిపై చర్చలు జరుపుతున్నామని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేటీఆర్‌పై కేసు అని వ్యాఖ్యలు చేశారు. విచారణకు మాత్రమే హైకోర్టు అనుమతించిందని.. కేటీఆర్ తప్పు చేసినట్లు చెప్పలేదన్నారు. కానీ కొంతమంది కోర్టు ఉత్తర్వులను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీబీ, ఈడీ విచారణకు కేటీఆర్ సహకరిస్తారని తెలిపారు. ఈనెల 9న ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరవుతారని వెల్లడించారు. అక్రమ కేసులతో ప్రజల దృష్టిని మరలచటానికి రేవంత్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులను ఎదుర్కోవటానికి తాము సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. "అరెస్ట్ చేస్తే చేసుకోండి.. భయపడేది లేదు'' అని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తోందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు రేవంత్‌ను వదలమన్నారు.

# చర్చకు సిద్ధం..



ఫార్ములా–ఇ రేస్ కేసు మలుపుల మీద మలుపులు తిరుగుతూ పవర్‌ఫుల్ యాక్షన్ మూవీని తలపిస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్‌పై ఫార్ములా–ఈ రేస్ కేసు రచ్చ రేపుతోంది. ఫార్ములా–ఈ రేస్ కేసులో ఇవాళ మరో బిగ్‌డే. ఉదయం నుంచి వరసబెట్టి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. తనపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది తెలంగాణ హైకోర్టు. అరెస్టును నిలుపుదల చేయాలన్న కేటీఆర్ అప్పీల్ కూడా తిరస్కరణకు గురైంది. ఈ క్రమంలో కేటీఆర్‌కు మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలని ఈడీ అధికారులు నోటీసుల్లో తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్ సుప్రీం కోర్టులో కేసు కొట్టివేతపై పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్ మంగళవారం రాత్రి మీడియాతో మాట్లాడారు. నాపై అక్రమ కేసు పెట్టారని, ఇది రాజకీయ ప్రేరేపిత లొట్టపీసు కేసు అని 2లో

# కేటీఆర్‌పై వ్యంగ్య బాణాలు సంధించిన పొంగులేటి



హైదరాబాద్, జనవరి 07: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు? అని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.

# మార్చి నెలాఖరు నాటికి టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలు పూర్తి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 7: తెలంగాణ టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలు మార్చి 31లోగా విడుదలవనున్నాయి. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల జరిగిన ఓ సమావేశంలో ప్రకటించారు. మొత్తం 563 గ్రూప్ 1 ఉద్యోగాలను మార్చి నెలాఖరు నాటికి భర్తీ చేయబోతున్నట్లు సీఎం రేవంత్ వెల్లడించారు. ఇప్పటికే ఈ పోస్టులకు సంబంధించిన ప్రిలిమ్స్, మెయిన్స్ పూర్తవగా త్వరలో ఫలితాలు వెల్లడించి నియామకాలు పూర్తి చేయనున్నట్లు వివరించారు. రాజీవ్‌గాంధీ అభయహస్తం పథకం కింద సివిల్స్ మెయిన్స్ రాతపరీక్షలో ప్రతిభ చూపి ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు జనవరి 5న ప్రజాభవన్‌లో రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశారు. సింగరేణి సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ%ొ%గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను ఏదో రకంగా అడ్డుకుని కాలయాపన చేయాలని కొందరు కుట్ర చేశారన్నారు. కానీ మా ప్రభుత్వం యువత ఉపాధి అవకాశాల కోసమే ఆలోచిస్తుందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రూప్–1 పరీక్షల ప్రకటనను 2011లో వచ్చింది. మళ్లీ 14 2లో

# మగాడివైతే రా..

అని ఆరోపించారాయన.

ఆ రెండు పార్టీలు ఒక్కటే..

బీజేపీ, కాంగ్రెస్ వేర్వేరు కాదని.. కాంగ్రెస్‌కు రక్షణ కవచంగా బీజేపీ పనిచేస్తుందని కేటీఆర్ విమర్శించారు. తనపై నమోదైన కేసుపై కాంగ్రెస్ కంటే బీజేపీ వాళ్లకే తొందర ఎక్కువ కనిపిస్తోందన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, వైసీపీకి కూడా ఇచ్చారని కేటీఆర్ చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి క్విడ్ ప్రోకో అర్థం కూడా తెల్వదని విమర్శించారు. కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాఘవా ఇంజనీరింగ్, మెగా ఇంజనీరింగ్ పంచుకున్నారని కేటీఆర్ చెప్పారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రేవంత్ సునకానందం పొందుతున్నారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కును ఉపయోగించుకుంటే తప్పేంటి? అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించి ఏసీబీ విచారణకు వెళితే.. విచారణ చేయలేదన్నారు. హైకోర్టు క్వాష్‌ను మాత్రమే కొట్టేసిందని.. తాను తప్పు చేసినట్లు చెప్పలేదన్నారు. కాంగ్రెస్ నేతలు సన్నాసులు.. దొంగలు.. అంటూ ఘాటైన వ్యాఖ్యలతో కేటీఆర్ విరుచుకుపడ్డారు. కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటానని స్పష్టం చేశారాయన. ఫార్ములా ఈ రేసుపై అసెంబ్లీలో చర్చ పెట్టమంటే సీఎం రేవంత్ పారిపోయాడన్నారు. అంతిమంగా న్యాయమే గెలుస్తుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# చర్చకు సిద్ధం..

వ్యాఖ్యానించారు. ఈ కేసులో అసలు పసలేదని హైకోర్టు క్వాష్ పిటిషన్ మాత్రమేకొట్టేసింది.. అవినీతిపరులకు అంతా అవినీతే కనిపిస్తుందని ఆరపించారు. అధికారం అడ్డుపెట్టుకుని అక్రమకేసు పెట్టారని, న్యాయవాదుల సమక్షంలో విచారణ జరగాలని అన్నారు. బురద చల్లితే ఊరుకునే ప్రసక్తే లేదని, ఫార్ములా–ఈ రేస్‌లో రూపాయి అవినీతి కూడా జరగలేదని స్పష్టం చేశారు. నేనెలాంటి తప్పూ చేయలేదని, నాకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని, జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో చర్చకు సిద్ధమని, ఏసీబీ, ఈడీ విచారణకు కూడా హాజరవుతా కేటీఆర్ అన్నారు.

# జీతాలు లేక పూట గడవక ఆవేదన చెందుతున్న కార్మికులు



**జోగులాంబ గద్వాల్ తెలంగాణ ముచ్చట్లు**

రాజోలి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ పాశుద్ధ కమిటీల పంచాయితీ కార్మికుల ధర్నా జరిగింది ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు తిప్పన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ మూడు నెలలకు అవుతున్న ఇంతవరకు కార్మికులకు వేతనాలు రావడంలేదని చాలీచాలని బ్రతుకులతో జీవనం పోషిస్తున్న కార్మికులకు జీతాలు నెల నెల వచ్చేటట్టు ఇవ్వాలని పొద్దున నుంచి సాయంత్రం వరకు గ్రామాన్ని మురికి కాలువలు శుభ్రం చేస్తూ రోడ్లు ఊడుస్తూ దుర్గంధపు వాసన లెక్క చేయకుండా అనారోగ్యాల పాలై కష్టపడి పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఇంతవరకు జీతాలు రావడం లేదని కార్మికులకు నెలనెలా జీతాలు వచ్చేటట్టుకు అధికారులు కృషి చేయాలని అలాగే తూర్పు గార్లపాడు లోని కార్మికులకు ఐదు నెలల దాటిన ఇంతవరకు వారికి వేతనాలు ఇవ్వడం లేదని దుకాణాలకు వెళితే ఉద్దర సరుకులు ఇవ్వడం లేదని దుకాణదారులు కార్మికుల నమ్మే స్థితిలో లేరని తక్షణమే పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పారిశుద్ధ కమిటీ గ్రామకార్యదర్శి లక్ష్మన్న అధ్యక్షులు తిక్కన్న కోశాధికారి సత్తార్మియా సహాయ కార్యదర్శి కృష్ణ ఉపాధ్యక్షులు సౌలు రాజు కమిటీ సభ్యులు పుల్లన్న శశి రెడ్డి నరసన్న చిన్న దస్తగిరి డ్రైవర్ రవి నడిపన్న మాభూమియా పెద్ద దస్తగిరి దుబ్బన్న గార్లపాడు మద్దిలేటి కార్మికులు పాల్గొన్నారు అనంతరం ఎంపీడీవో ఖాజావలి పంచాయతీ కార్యదర్శి కృష్ణ వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

ప్రజా ప్రభుత్వంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామని ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ అన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణస్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు దేశ చరిత్రలో ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేసిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి గెలిచిన సంవత్సరం లోపే మోత్కురావుపేట చందుర్తి రోడ్డు ని ర్మాణానికి అనుమతులు తెచ్చామన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి మం డల కేంద్రంలో రూ 34 లక్షల 50 వేల అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం కాచారం గ్రామంలో మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌కుమార్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు సింగరెడ్డి నరేష్‌రెడ్డి, రమేష్‌రె డ్డి, చేపూరి నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, కొమురయ్య, బలగం రాజేష్, దాసరి శంకర్, ఉరుమడ్ల నర్సయ్య పాల్గొన్నారు

# మార్చి నెలాఖరు నాటికి టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలు పూర్తి: సీఎం రేవంత్‌రెడ్డి

ఏళ్ల తరవాత 2025లో ఈ నియామకాలు చేపట్టబోతున్నామన్నారు. అప్పట్లో గ్రూప్ 1కి సన్నద్ధమైన 21, 22 ఏళ్ల నిరుద్యోగులకు ఇప్పుడు 35 సంవత్సరాలకు చేరుకుంటారని అన్నారు. 14 ఏళ్ల పాటు వారిని త్రిశంకుస్వర్గంలో ఉంచడం కన్నా నరకం ఏమైనా ఉంటుందాని ప్రశ్నించారు. సివిల్స్ పరీక్షలకు శిక్షణ పొందే వారికి ఢిల్లీలో అవసరమైన సహకారం అందించాలని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌కు ఆదేశాలిస్తామన్నారు. అత్యధికంగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లు తెలంగాణ నుంచే ఎంపికవుతున్నారని, అందుకు అనుగుణంగా తెలంగాణ పిల్లలు రాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల ప్రకారం నియామకాలు చేపట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. వెనుకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి ఎక్కువమంది సివిల్స్ విజేతలుగా నిలుస్తున్నారని, అలాగే తెలంగాణ నుంచి కూడా ఎంపికవ్వాలని రూ.లక్ష చొప్పున సాయం చేస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలు కొనడానికి డబ్బులు లేకపోయినా కూలీగా పనిచేస్తూ ఐఆర్ఎస్‌కు ఎంపికైన బలరాం.. ప్రస్తుతం సింగరేణి సీఎండీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. సివిల్స్‌లో టాప్ ర్యాంకులు సాధించి తెలంగాణకు సేవలు అందిస్తే మంచిది. ఇతర రాష్ట్రాలకు ఎంపికైనా తెలంగాణకు సహకారం అందించాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో 55,143 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని, పదేళ్లుగా పేరుకుపోయిన నిర్లక్ష్యాన్ని వదిలించి ప్రతిశాఖలో ఉద్యోగాలను భర్తీ చేస్తున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. సివిల్స్ ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతిఒక్కరూ ఎంపికవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి చెప్పారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ

- ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు
- వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు పెద్దమందడి మండలంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ మంగళవారం పెద్దమందడి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ..మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని గత పాలకుల మాదిరిగా ఎలాంటి పక్షపాతం చూపబోమని



ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారులకు తప్పకుండ ఇస్తామని ,విపక్షాలు చెప్పే మాటలు నమ్మి మోసపోవదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణ రెడ్డి పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకట స్వామి, పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి, టైలర్ రవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రైతులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు వినూత్న నిరసన



- రైతు భరోసా 15000 వేలు వెంటనే చెల్లించాలి
- పెద్దమందడి బిఆర్ఎస్ నాయకులు

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మదిగట్ల గ్రామంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు వినూత్న నిరసన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతు భరోసా 15000 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 12000 ప్రకటించడం రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా 15 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని పంట పొలాలలో వినూత్న నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రైతు భరోసా12వేలు తగ్గించి నిర్ణయించడం, తెలంగాణ రైతుల నడ్డి విరుస్తూ తెలంగాణ ప్రజలందరి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిందని నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ దయాకర్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శివారెడ్డి, సేనాపతి, చిత్తూరు కృష్ణారెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, సతీష్, మల్ల సురేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన 600 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్న ఆర్బన్ పోలీసులు-ఇన్స్‌పెక్టర్ భాను ప్రకాష్





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ అన్నారు. ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతాలో అక్రమంగా పాత రైస్ మిల్లులో 600 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఖానాపురం హవేలి పోలీసుల ఆధ్వర్యంలో సోదాలు చేసి పట్టుకున్నారు.ఈ బియ్యం ఎక్కడి నుంచి సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పురామయించారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని, ప్రాథమికంగా షేక్ నజీర్ 28 సం,, అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు.

అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని, తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# పొంగులేటి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోరం కనకయ్య, మేకల మల్లిబాబు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని వారి క్యాంప్ ఆఫీస్ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి, ఖమ్మం జిల్లాలోని యాదవుల సమస్యలపై వివరించగా సానుకూలంగా పొంగులేటి స్పందించి ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈ విధంగా అయితే 6 గ్యారంటీల పథకాల అమలు జరుగుతూ ఉన్నదో, బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధికి కట్టుబడి ఉన్నదో, కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండిన యాదవుల సమస్యలను ఇప్పటికే గుర్తించామని, తప్పకుండా, త్వరలో అందరికీ న్యాయం చేకూర్చే విధానం ప్రకటిస్తామని హామీ ఇచ్చారని మల్లి బాబు యాదవ్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బానోత్ చింతు, మూల మధుకర్ రెడ్డి, చేపల శ్రీను, కంబాల ముసలయ్య,



రాసాల నాగేశ్వర్రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాలు







## జాగ్రత్తలకు మారుపేరు 'సర్వజ్ఞ' అన్నింటిలోనూ ముందే 'సర్వజ్ఞ'

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. సర్వజ్ఞ పాఠశాల అన్నిటిలోనూ ముందే ఉంటుంది అనడానికి నిదర్శనంగా చెప్పవచ్చు. జనవరి 7న విద్యార్థులందరితో రోడ్డు భద్రత గురించి ర్యాలీ చేయడం జరిగింది. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు "వేగం కన్నా, ప్రాణం మిన్న" అనే నినాదంతో విద్యార్థులందరూ "హెల్మెట్ లేని ప్రయాణం నేరం" అని, ట్రాఫిక్ రూల్స్ ను అందరూ పాటించాలని గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ సాగర్ బాబు పాల్గొని ట్రాఫిక్ రూల్స్ సిగ్నల్స్ గురించి చక్కగా వివరించారు. దేశంలో ప్రతి సెకన్ కు ముగ్గురు రోడ్డు ప్రమాదంలోనే ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ కన్న వాళ్లకు జీవితాంతం కన్నీళ్లను మిగాల్చవద్దని, ప్రతి ఒక్కరు నిబంధనలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలు ఉండవని అన్నారు. అలాగే సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్ వి నాగేంద్ర కుమార్ పాల్గొని రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్టు పెట్టుకోవాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులతో బయటకు వెళ్ళినప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడేలా చూసుకోవాలని చెప్పారు. దీని వలన అందరం క్షేమంగా ఉంటామని తెలియజేశారు. "అతివేగం ప్రమాదకరం" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, నీలిమా, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్ట్ ముఖేష్ ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి
- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జాతీయ మీడియా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను పాశవికంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... 120 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్ పనిలో జరుగుతున్న అవినీతిని వార్త రూపంలో బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవికంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్ లో డెడ్ బాడీని దాచి పెట్టడం బాధాకరం అన్నారు. వృత్తి పరంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ అవినీతిని బయటపెట్టె జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.టి.వి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షుడు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, టెంజూ నగర కార్యదర్శి కరీష అశోక్, సాయి, శ్రీనివాస్, నగేష్, వెంకటేశ్వరరెడ్డి, మదర్ సాహెబ్ ,మోహన్, వెంకటేశ్వర్లు, బాబు, రాజేంద్రప్రసాద్, కృష్ణారావు, మక్కా రవీందర్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి అందని రేషన్ బియ్యం

మరో వారం రోజుల్లో సంక్రాంతి పండుగ.. పది రోజుల ముందే ప్రతి ఇంట్లో చకినాలు, అరిసెలు, గారెలు చేసుకొని తింటూ కుటుంబ సభ్యులంతా ఆనందోత్సహాల మధ్య పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. ఈ పిండి వంటలు చేసుకోవడానికి బియ్యం పిండే ప్రధాన వనరు. ఇప్పుడు ఆ బియ్యం అందక గ్రామీణ ప్రాంతాల్లో సగం మంది పిండి వంటలు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ జనవరి మాసంలో రేషన్ బియ్యం అందలేదు. పౌరసరఫరాలశాఖలో పనిచేసే హమాలీలు జనవరి 1 నుంచి సమ్మెకు దిగడంతో బియ్యం బస్తాలు ఎత్తేవారు, దించేవారు లేక ప్రజాపంపిణీ వ్యవస్థ డీలర్లకు రవాణా నిలిచి పోయింది. పైసా అవసరం లేకుండా బియ్యం లభ్యమయ్యే పరిస్థితి నుంచి కిలోకు 50 రూపాయల వరకు వెచ్చించి బియ్యం కొనుక్కొని పిండివంటలు చేసుకోవలసిన పరిస్థితి రావడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# ఆదర్శ కులాంతర వివాహాలు చేసుకోవడంలో యువత ముందుండాలి.

- డి.వై.యఫ్.ఐ పూర్వ జిల్లా నాయకులు వై.విక్రమ్ పిలుపు.
- డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 76వ ఆదర్శ వివాహం నిర్వహణ.






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఆదర్శ కులాంతర వివాహాలు చేసుకోవడంలో యువత ముందుండాలనీ,పౌరసమాజం కులంతర ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలనీ డి.వై.యఫ్.ఐ జిల్లా పూర్వ నాయకులు వై.విక్రమ్,రిటైడ్ లెక్చరర్ టీ.లక్ష్మినర్సయ్య లు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్ లో రఘునాధపాలెం మండలం పువ్వాడ నగర్ కి చెందిన సాయి గణేష్,యామిని లకు డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ చేగువేరా ఆదర్శ వివాహ వేధిక ఆధ్వర్యంలో 76వ ఆదర్శ వివాహం నిర్వహించడం జరిగింది. ఈ వివాహ వేడుకకు ఆచార్యులుగా రిటైడ్ లెక్చరర్ టీ.లక్ష్మినర్సయ్య,చింతల.రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి.వై.యఫ్.ఐ జిల్లా పూర్వ నాయకులు వై.విక్రమ్,దొంగల.తిరుపతి రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నిటి.రమ్య లు పాల్గొని మాట్లాడుతూ నేడు సమాజంలో నిజమైన ప్రేమికులకు రక్షణ లేకుండా పోయిందని,కులాంతర వివాహం చేసుకునే వారిపై కొందరు దాడులకు పాల్పడుతున్నారని పరువు హత్యలు చేస్తున్నారని అలాంటి సంఘటనలను అందరూ వ్యతిరేకించాలని వారు అన్నారు. ఆదర్శ కులాంతర వివాహాలు చేసుకోవడంలో యువత ముందుండాలని,కులాంతర,మతాంతర వివాహాలు చేసుకునే వారికి రక్షణ చట్టం తేవాలని,సంక్షేమ పథకాలు ప్రత్యేక అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలతో కుల నిర్మూలనకు కొంత కృషి జరుగుతుందని అందుకే ఆదర్శ కులాంతర వివాహాలు చేసుకోవడంలో యువత ముందుండాలనీ, పౌరసమాజం కులంతర ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలనీ నిజమైన ప్రేమికులకు అండగా డి.వై.యఫ్.ఐ చేగువేరా ఆదర్శ వివాహ వేధిక ఉంటుందనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ జిల్లా నాయకులు కొంగర.నవీన్,కూచిపూడి.నరేష్, షేక్.ఇమామ్,మట్ట.ప్రసన్న, నాగేశ్వరరావు, యస్.యాఫ్. ఐ నాయకులు వినోద్,వెంకట్ వధూవరుల స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్‌పై పసికందు..

అసలు వీళ్లు మనుషులేనా.. రానురానూ మానవత్వం కూడా మంట గలిసిపోతోంది.. కొందరయితే జాలి, దయ అనే వాటిని మరిచి, పాశవికంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ దారుణ ఘటన తెలంగాణలోని పెద్దపల్లిలో చోటు చేసుకుంది. పెద్దపల్లిలోని కూనారం గేటు సమీపంలో ట్రాక్ మధ్యలో రెండు నెలల వయస్సు ఉన్న మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్ళిపోయారు. రైల్వే సిబ్బందికి పసికందు ఏడుపు వినిపించడంతో.. పోలీసులకు సమాచారం అందించారు. రామగుండం రైల్వే సీఐ సురేష్ గౌడ్ తన సిబ్బందితో వచ్చి శిశువును ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లి, చికిత్స అందించారు. అయితే శిశువు ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు. స్థానిక పోలీసులకు రైల్వే పోలీసులు సమాచారం అందించి ఈ ఘటనపై దర్యాప్తు చేయిస్తున్నారు.పట్టాలపై శిశువును వదిలి వెళ్లిన వారికి కఠినమైన శిక్షలు వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నవ మాసాలు మోసి, జన్మనిచ్చిన తల్లి కూడా తన బిడ్డను వదులుకోవడాన్నిఎలా ఒప్పుకుందని.. ఇంత కర్కషత్వం ఎందుకని.. ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇలాంటి ఘటనలు చూసినప్పుడు ఇలాంటి వారి కంటే, జంతువులే బెటర్ అని అనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.
అయితే.. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.. పరిసర ప్రాంతంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు అధికారులు.. ఆ సమయంలో రైళ్ల రాకపోకలు లేకపోవడంతో చిన్నారి ప్రాణం దక్కిందని పోలీసులు తెలిపారు.

# బొడ్డు నాగేశ్వరరావు కు గాన కోకిలా అవార్డు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రచన గాయకుడు ఉద్యమ కళాకారుడు బొడ్డు నాగేశ్వరరావు కు గాన కోకిల అవార్డు లభించింది. కడు భీవరికంతో పుట్టి రెక్కాడితే డొక్కాడని నాగేశ్వరరావు ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామనికి చెందినవాడు. తను నమ్ముకున్న గాళానే కన్నతల్లిగా భావించి " పాటకే ప్రాణంగా ఆటనే ఆయువు గా పెట్టుకొని బ్రతుకుతున్న బొడ్డు నాగేశ్వరరావుకు ఫీపుల్స్ మూమెంట్స్ సంస్థ అధ్యర్యంలో ప్రతి యేటా సామాజిక కళారంగాలలో విశిష్ట సేవలు చేసిన వారికి పురస్కారం ఈ ఏడాది బొడ్డు నాగేశ్వరరావుకు వరించింది. ముస్మాబాద్ పట్టణంలో సంస్థ ఆధ్యర్యంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి చేతులు మీదుగా నాగేశ్వరరావు కు ఈ పురస్కారం అందుకునాడు. నాగేశ్వరరావు గత 20 సంవత్సరములగా వివిధ కళారూపాలు, సామాజిక కార్యక్రమాలు ద్వారా తను వ్రాసి పాడిన ఉద్యమ గీతాలు, కరోనా మహ్మమారిపై వ్రాసిన పాటలు ఆకట్టుకున్నాయి. దేశానికి వెన్నుముక అయినా రైతు, జవాన్లపై పాడిన గీతాలు బతుకమ్మ పాటలు, సామాజిక గీతాలకు ఈ అవార్డు లభించింది. నాగేశ్వరరావుకు ఈ అవార్డు లభించడం పట్ల నాతోటి కళాకారులు, స్నేహితులు, ప్రజా పతి నిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదినాన్ని ఖమ్మం నగరంలోని పాకబండ పార్క్ నందు గల లూయిస్ బ్రెయిలీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి 23వ డివిజన్ కార్పొరేటర్ గారైన షేక్ మఖ్బుల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విజువల్లి ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ , అన్ఎంప్లాయిస్ బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షులు వీరబాబు మరియు అంధ ఉపాధ్యాయులైన నాగేంద్రమ్మ , ఎమ్మెస్ రావు, వసంతరావు మరియు ధర్మసాయి తదితరులు హాజరై వారి స్ఫూర్తివంతమైన సందేశాన్ని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ గారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంధుల సంఘం విజ్ఞప్తి మేరకు ఖమ్మం పట్టణంలోని తన డివిజన్ పరిధిలోనీ పాకబండ పార్కులో, మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో సర్ లూయిస్ బ్రెయిల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకలు జరుపుకోవడం తనకు సంతోషంగా ఉందన్నారు. లూయిస్ బ్రెయిలీ కనుగొన్న లిపి ద్వారా అంధ విద్యార్థులు విద్య అభ్యాసాన్ని కొనసాగించి ఎంతో ఉన్నత శిఖరాలకు చేరుకొని సాధారణ వ్యక్తులకు ఏమాత్రం తీసిపోకుండా ఇతరులకు స్ఫూర్తివంతంగా నిలుస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు, అదే విధంగా వారి సమస్యలన్నిటినీ కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్ లూయి బ్రెయిల్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులకు సంబంధించిన సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కార దిశగా అడుగులు వేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి నివాస్ ప్రత్యేక పాఠశాల కు చెందిన అంధులైన బాలబాలికలు మరియు జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన అంధులు పాల్గొనీ లూయీ బ్రెయిల్ జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

# గ్రేస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పిల్లలందరికీ న్యూ ఇయర్ కానుకలు






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జి ఎస్ ఎస్ గ్రేస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జిపిఎస్ కూచావల్లా ల్ పార్మీ బృందం పాక బండ బజార్ జిపి ఎస్ , సంభాని నగర్, బికే బజార్ , ఎంపి పి స్ జగ్గయ్య మిల్, ఎం పి పి ఎస్ కొత్తూరు, జడ్పీహెచ్ఎస్ కొత్తగూడెం, ఎం పి పి ఎస్ కొత్తగూడెం ఎస్సీ కాలనీ ఎం పి పి ఎస్ అల్లిపురం, అగ్రహారం కాలనీ, కొత్తూరు మరియు జిహెచ్ఎస్ శాంతినగర్ పాఠశాలకు నూతన సంవత్సరం మరియు క్రిస్మస్ పండుగ ల సందర్భంగా సుమారుగా 1170 మందికి రగ్గులు, స్నాక్స్ మరియు బొమ్మలు జిపిఎస్ శాంతినగర్ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణ కుమారి, మరియు పిఎస్ హెచ్ఎం కట్ట వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా కానుకలను జిఎస్ఎస్ అధినేత వ్యవస్థాపకులు రెండవ బిషప్ జాకబ్ తరపున సతీష్ మరియు టి జీవన్ పాల్గొని పై కానుకల న్నిటిని అందజేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం మాట్లాడుతూ పిల్లలందరూ జాకబ్ తరఫున అందజేస్తున్న కానుకలను స్వీకరించి చక్కగా చదువుకోవాలన్నారు. వింటర్ సీజన్ లో ఈ రగ్గులను ఉపయోగించుకోవాలన్నారు. నా కాంప్లెక్స్ పరిధిలో ఉన్న సుమారు గా 1170 మంది విద్యార్థులకు అన్ని పాఠశాలలకు పైకానుకొలను అందజేసినందుకు జాకబ్ కృతజ్ఞతలు తెలియజేసినారు. పిఎస్ హెచ్ఎం మాట్లాడుతూ పిల్లలంతా జాకబ్ ఇచ్చిన కానుకలు చక్కగా ఉపయోగించుకోవాలని పిల్లల తరపున మరియు నా తరపున జాకబ్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు. వారు ఇంతే వారు నిండు నూరేళ్లు జీవించి పేద విద్యార్థులకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు ....

- **అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**
- **మార్కెట్ యార్డ్ వద్ద అవసరమైన భద్రత కల్పించాలి**
- **మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, ధర హెచ్చు, తగ్గుదల, మిర్చి యార్డులో సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్‌లి**





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, హెూం గార్డ్స్ కేటాయింపు,
మిర్చి రేట్ హెచ్చు, తగ్గుదల, ఫైర్ ఇంజన్ ఏర్పాటు, మిర్చి యార్డులో సౌకర్యాలు, తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, పోలీస్, ఫైర్, మునిసిపల్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు జరిగిందని, లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అన్నారు. మన జిల్లాలోని మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు.
మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా మిర్చి పంట ఎగుమతి జరుగుతుందని అన్నారు. 2021 -22 ఆర్థిక సంవత్సరంలో సరాసరి 17 వేల ధర వచ్చిందని, గత 2 సంవత్సరాలు ధర 20 వేలకు పైగా పోయిందని, అంతర్జాతీయ మార్కెట్ కారణాల వల్ల ప్రస్తుతం పంట వచ్చే సమయానికి ధర 14 వేలకు తగ్గిపోతుందనే అంచనా ఉందని అధికారులు తెలిపారు.
మార్కెట్ యార్డులో సీసీ కెమెరా, టాయిలెట్స్, బయో మెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాలు, మొదలగు వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.
ఖమ్మం ఏ.ఎం.సి. పరిధిలో 18 లక్షల బస్తాలను భద్ర పరిచేందుకు 19 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చి సీజన్ సందర్భంగా అదనంగా 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మార్కెట్ యార్డ్ వద్ద భద్రత కోసం 20 మంది హెూం గార్డులను కేటాయించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను రెగ్యులేషన్ చేయాలని, ఖమ్మం మార్కెట్ యార్డ్ కు అన్ని మార్గాల నుంచి వచ్చే మిర్చి వాహనాలను నియంత్రిస్తూ వాహనాలు యార్డుకు అనుమతించి మార్కెట్కు వచ్చే అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.మార్కెట్ యార్డు వద్ద మిర్చి పంట విక్రయాల నేపథ్యంలో అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విక్రయాల సమయంలో మార్కెట్ యార్డు దగ్గర పటిష్ట భద్రత, ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మార్కెట్ దగ్గర పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, ఏసిపి యు.ఎస్. రాజు, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఖమ్మం చిల్లీస్ ట్రేడర్స్ ప్రెసిడెంట్, కోల్డ్ స్టోరేజ్, దిగుమతి, మిర్చి శాఖ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట కేసులో హైడ్రా విజయం

హైదరాబాద్, జనవరి 7: అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట పునరుద్ధరణపై హైడ్రాకు అనుకూలంగా హైకోర్టు మంగళవారం తీర్పు ఇచ్చింది. బతుకమ్మ కుంటను కుంటగానే గుర్తిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 'అగ్రిమెంట్ ఆఫ్ సేల్' ఆధారంగా మూడు దశాబ్దాలుగా సదరు స్థలం తమదేనంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. కుంటను పునరుద్ధరించాలంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు హైడ్రాకు సంబంధిత పత్రాలు అందజేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ నవంబరు 13న సందర్శించి, అదే రోజు కుంట పునరుద్ధరణకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సుధాకర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా మధ్యంతర స్టే జారీ అయింది. ఆ తర్వాత హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు భూ రికార్డులు పరిశీలించి కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం.. సుధాకర్ రెడ్డికి సదరు భూమిపై ఎలాంటి హక్కులు లేవని, అది బతుకమ్మ కుంట స్థలమేనని తీర్పు చెప్పింది. ఈ తీర్పుపై రంగనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున సంబంధిత పత్రాలు కోర్టుకు సమర్పించి విజయానికి సహకరించిన ఉద్యోగులకు హైడ్రా ప్రధాన కార్యాలయంలో సన్మానం చేశారు. తాజా సర్వే ప్రకారం అక్కడ మిగిలి ఉన్న భూమి 5.15 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. ప్రస్తుతం అక్కడ నివాసం ఉంటున్న వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెరువు తవ్వకానికి ఆదేశాలు జారీ చేశారు. ఒకప్పటి ఎర్రకుంటే కాలక్రమంలో బతుకమ్మ కుంటగా మారిందని, దాన్ని పునరుద్ధరిస్తే చుట్టుపక్కల ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని రంగనాథ్ తెలిపారు. పర్యావరణం మెరుగుపడడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రాజెక్ట్ పనుల పురోగతి పై ఇర్రిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, యాతాలకుంట టన్నెల్ పూర్తి, జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు, పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి, పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు, భూ సేకరణ, అటవీభూముల స్థితిగతులు, ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరపి, మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూమలకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఇర్రిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 'చందు' క్లిక్ జాతీయ ప్రత్యేకం...!






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయిలో ప్రత్యేక ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రత్యేక బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందూని నిర్వహకులు అభినందిస్తూ 'మూసిని సీతారత్నం మెమోరియల్ స్పెషల్ అవార్డు' ను అందించారు. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.....

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.
మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి రూ. 26.30 కోట్ల వ్యయంతో పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జి.పి., ఆరోగ్య ఉప కేంద్ర భవనాలకు ప్రారంభోత్సవాలు చేసారు.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతమైన ఎర్రుపాలెం మండల అభివృద్ధి దిశగా చేపట్టే పనులను నిర్ణిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను సూచించారు.
ఎర్రుపాలెం మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.
మీనవోలు గ్రామంలో 21 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, పేగళ్లపాడు గ్రామంలో 8.80 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, మధిర నుండి ఎర్రుపాలేం ఆర్ అండ్ బి రోడ్డు 17/0 కిలోమీటర్ నుండి 21/3 వరకు, ఎర్రుపాలెం పట్టణ పరిధిలో 18 కోట్ల ప్లాన్ నిధులతో నాలుగు వరుసల రహదారి పనులు, ఎర్రుపాలెం గ్రామంలో 30.60 లక్షలతో చేపట్టిన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు, ఎస్సీ కాలనీలో 11.25 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు, తెల్లపాలెం వద్ద 9.80 లక్షలతో చేపట్టిన 2 సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కంద్రిక గ్రామంలో 7 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.
అనంతరం ఎస్.టి. ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో నిర్మించిన కంద్రిక గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. బంజర గ్రామంలో 5.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జమలాపురం గ్రామంలో 19.50 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపనలు చేశారు.
అనంతరం ఉప ముఖ్యమంత్రి సత్యనారాయణపురం గ్రామంలో ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెంకటాపురం నుండి గట్ల గౌరారం రోడ్డు అభివృద్ధి పనులకు, సత్యనారాయణ పురం గ్రామంలో 9 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, నారాయణపురం గ్రామంలో 9.75 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, నారాయణ పురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి, వెంకటా పురం గ్రామంలో 15.50 లక్షలతో చేపట్టిన మూడు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంపై దాడి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి:

బీజేపీ వర్సెస్ కాంగ్రెస్.. మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్ నాంపల్లిలో హింసాత్మక ఘటనలు చెలరేగుతూనే ఉన్నాయి. ప్రియాంకగాంధీపై బీజేపీ నేత రమేష్ బిధూరి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ.. బీజేపీ ఆఫీసును ఇవాళ ఉదయం కాంగ్రెస్ కార్యకర్తలు ముట్టడించారు. కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణతో బీజేపీ ఆఫీస్ దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆ ఘటనలో పలువురికి గాయాలు కూడా అయ్యాయి. అనంతరం గాంధీభవన్ దగ్గర సేమ్ టూ సేమ్ అదే సీన్ రిపీట్ అయింది. కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ గాంధీభవన్‌ను బీజేపీ ముట్టడించింది. బారీకేడ్లు తోసుకుని వెళ్లి గాంధీభవన్‌వైపు వెళ్లారు బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు.. అక్కడ ఫ్లెక్సీలను చించి వేశారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.కాగా.. బీజేపీ కార్యాలయంపై దాడిని.. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు.. కాంగ్రెస్ నేతలు.. గూండాలతో కలిసివచ్చి రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై, బీజేపీ నేతలపై దాడులు చేశారని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాళ్లు, కర్రలతో బీజేపీ నేతల తలలు పగలకొడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ఎవరూ రోడ్ల మీద తిరగలేరని వార్నింగ్ ఇచ్చారు. తమ సహనాన్ని అసమర్థతగా భావించొద్దన్నారు. తాము కఠిన నిర్ణయాలు తీసుకోక ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని కిషన్ రెడ్డి సూచించారు.మహేష్ గౌడ్ సీరియస్..
యూత్ కాంగ్రెస్ నాయకులపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీరియస్ అయ్యారు. నిరసనలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండాలని సూచించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలు ఖండించాల్సినవే అని చెప్పారు. కానీ పార్టీ కార్యాలయంపై దాడికి దిగడం సరికాదన్నారు. బీజేపీ నేతల దాడి కూడా సరైంది కాదన్నారు. శాంతిభద్రతల విషయంలో బీజేపీ నేతలు సహకరించాలని సూచించారు.అసలేం జరిగిందంటే.. ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే ఢిల్లీ రోడ్లను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా మారుస్తామంటూ రమేష్ బిధూరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఢిల్లీలోని కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రస్తుతం రమేష్ బిధూరి బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఇదే అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఆమ్ఆద్మీ అభ్యర్థిగా ఢిల్లీ సీఎం ఆతిశీ బరిలోకి దిగారు. కాంగ్రెస్ నుంచి అల్కా లాంబా ఈ సెగ్మెంట్‌లో పోటీచేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంకాగాంధీని ఉద్దేశించి రమేష్ బిధూరి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నా, దుమారం మాత్రం తగ్గలేదు. ఈనేపథ్యంలోనే బీజేపీ ఆఫీసును ముట్టడించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించారు. ఈ నిరసన కార్యక్రమం హింసాత్మకంగా మారింది.

# ఇశ్రాయేల్ తీర్ధయాత్రకు కార్యాలయాన్ని ప్రారంభించిన బిషప్ హౌస్ ప్రొక్రేటర్ ఫాదర్ ఐజక్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం పట్టణం బైపాస్ రోడ్డులోని స్థానిక కరుణగిరి కాంప్లెక్స్ నందు బిషప్ హౌస్ ప్రొక్రేటర్ ఫాదర్ ఐజక్ చే హెూలీల్యాండ్ టూర్ అనగా యెరూషలేము యాత్రకు వెళ్ళదలచిన క్రైస్తవ విశ్వాసులకు మార్గదర్శకం చేయుటకు కార్యాలయము ప్రారభించబడినది . యెరూషలేము యాత్రకు వెళ్లాలని అనేక క్రైస్తవ విశ్వాసులకు ఆశా ఆసక్తి ఉన్నప్పటికీ ఎలా వెళ్లాలో తెలియక చాలామంది ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి కార్యాలయం అందుబాటులో ఉండుట వలన అందరికి అనుకూల మరియు సుళువైన విధంగా మార్గం సుగమనమౌతుందని భావించి క్రైస్తవ విశ్వాసులందరు ఈ మంచి అవకాశం వినియోగించుకుంటే మంచిదని ఫాదర్ ఉపన్యసించారు . కార్యాలయము నిర్వాహకులు డాక్టర్ మాచర్ల శేఖర్ బాబు మాట్లాడుతూ యెరూషలేము యాత్రలో ఇశ్రాయేల్ దేశంతోపాటు ఈజిప్ట్ పాలస్తీనా మరియు జోర్దాన్ అను మొత్తం నాలుగు



దేశాలలో పరిశుద్ద బైబిల్ గ్రంధములోని అనేక పవిత్ర స్థలాలను చూపిస్తూ వాటి ప్రాముఖ్యతను సంపూర్ణంగా వివరిస్తూ ఈ యాత్ర ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమములో పాస్టర్ శ్యామ్ బాబు , బ్రదర్ కరుణాకర్ , బ్రదర్ ప్రభాకర్ , బ్రదర్ రాఘవులు బ్రదర్ ఛారి , బ్రదర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజలకు సేవ చేస్తే ఎంతో సంతృప్తి



- వైద్యులు ప్రాణం పోసే వ్యక్తులు
- ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం కృషి
- సంబంధిత నిపుణులచే మెరుగైన వైద్యం అందిస్తాం
- ప్రభుత్వ ఆస్పత్రి సేవల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తెలియజేయండి
- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి. రామచంద్రయ్య

**తెలంగాణ ముచ్చట్లు :**
ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి.రామచంద్రయ్య అన్నారు. వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాబు చనిపోవడం దురదృష్టకరమైన సంఘటనని భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా జాగ్రత్త పడతామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి రామచంద్రయ్య తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల సర్వీసు అందిస్తూ సంబంధిత నిపుణులచే మెరుగైన వైద్యం అందిస్తున్నామని చిన్న పిల్లలకు, సాధారణ జబ్బులకు, ప్రసూతి సేవలు అందిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందిస్తున్నామని ఆయన తెలిపారు. కొన్ని సంఘటనలు జరగడం వలన ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని నిరంతరం పర్యవేక్షిస్తూ సిబ్బందికి డాక్టర్లకు నిరంతరం సలహాలు సూచనలు ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ముందుకు తీసుకెళ్తామని వైద్య పరీక్షలు ఎమర్జెన్సీ సంబంధించిన పరీక్షలు చేస్తున్నామని బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉన్నదని అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. డాక్టర్ అంటే ప్రాణాలు పోసే వ్యక్తిగా పనిచేస్తున్నామని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు మరింత ఉపయోగించుకోవాలని ఎలాంటి ఇబ్బంది ఉన్న తనకు తెలియజేయాలని ఆయన తెలిపారు. వికారాబాద్ ప్రాంత వాసుడైన నాకు వికారాబాద్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష ప్రజలకు సేవ చేస్తే ఎంతో సంతృప్తి ఉంటుందని డబ్బు లేని వారే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు అనే కోణంతో వచ్చే ప్రతి పేషెంట్ ను జాగ్రత్తగా చూసి తగిన చికిత్స అందించే విధంగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. 56 మంది డాక్టర్లు, 164 మంది నర్సింగ్ కేడర్ తో హాస్పిటల్ నిర్వహిస్తున్నామని 24 గంటలు డ్యూటీ డాక్టర్లు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిన్న జరిగిన సంఘటనపై విచారణ కమిటీ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు




**తెలంగాణ ముచ్చట్లు :**
ఈ రోజు జహీరాబాద్ పట్టణానికి చెందిన 7 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన రూ 2,76,000/- విలువ గల చెక్కులను గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు గారు సీనియర్ నాయకులు నామ రవికిరణ్ , మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా ,సత్యం ,మూర్తుజా,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, ప్రభు,నరేష్ రెడ్డి, అశోక్ రెడ్డి
గార్లతో కలిసి అందజేయడం జరిగింది ......
బాగరెడ్డిపల్లి కి చెందిన మల్లేశం గారికి రూ. 16,500/- ,తబిత గారికి రూ. 48,000/-
రంజోల్ లి కు చెందిన లిశ్రీనివాస్ లి గారికి లిరూ. 29,500/-,బాబు గారికి రూ. 60,000/
మూస నగర్లికి చెందిన లిసుబియ ఫర్యాల్ ఖాన్ గారికి లిరూ. 60,000
రచన్న పేట్లి కి చెందిన రాధిక గారికి రూ. 36,000/- ,
షుషీలమ్మ గారికి రూ. 26,000/-
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి నాయకులకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు....

# రామలింగంపల్లిలో జన కళ్యాణ్ దివాస్..

**తెలంగాణ ముచ్చట్లు :**
బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రి జిల్లా కోశాధికారి సల్ల బిక్షపతి గారి సొంత గ్రామం రామలింగంపల్లిలో జన కళ్యాణ్ దివాస్ నిర్వహించడం జరిగినది,
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌ,, మేడి ప్రియదర్శిని గారు హాజరై తాము మాట్లాడుతూ ప్రతి సంవత్సరం %దీఎ్రా% జాతీయ అధ్యక్షురాలు మాయావతి గారి పుట్టినరోజు సందర్భంగా %దీఎ్రా% వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం గారు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి మార్గంలో బహుజన సమాజం రాజ్యాధికారంలో తమ వాట సాధించినప్పుడు మాత్రమే ఆర్థిక,సామాజిక న్యాయం, జరుగుతుందని కాబట్టి ప్రజల నుండే విరాళాలు సేకరించి తద్వారా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రజలకే జవాబుదారీగా బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందని



కావున బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించి తన వంతు బాధ్యతగా విరాలు ఇవ్వాలని మాట్లాడడం జరిగినది, ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ గారు, సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య గారు, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వీరస్వామి గారు, కార్యదర్శి కోరబోయిన పాండు గారు,అసెంబ్లీ కోశాధికారి బండారు జహంగీర్ గారు, %దీఎఖీ% కన్వీనర్ సిలివేరు మహేందర్ గారు, రామలింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సుంచు నరసింహా గారు తదితరులు పాల్గొన్నారు

# దాడికి నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..



**తెలంగాణ ముచ్చట్లు :**
భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ గుండాల దాడికి నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జన్నంపల్లి శ్యాంసుందర్ రెడ్డి గారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్త గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేయడం సిగ్గుచేటు అని తెలంగాణలో అధికారంలోకి వచ్చి ప్రజలకు హామీలు ఇచ్చి నెరవేర్చకపోగా వీధి రౌడీల్లాగా వ్యవహరిస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రోజుకొక మాట వేశం వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలారా ఖబర్దార్ ఇలాంటి పిచ్చి వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఊరుకోరని మేము జాతీయస్థాయిలో అధికారంలో ఉన్నామని మీరు కేవలం కొన్ని రాష్ట్రాలకే పరిమితమై ప్రాంతీయ పార్టీ హెూదా కూడా లేకుండా ఉన్నారని అన్నారు

ఈ సందర్భంగా పాల్గొన్నవారు మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పదరాజు ఉమా శంకర్ రావు, కౌన్సిలర్ లు ఉదయగిరి విజయ్ కుమార్, ఉదరి లక్ష్మీ సతీష్, జనగాం కవిత నరసింహచారి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, నీలం రమేష్, పట్టణ ప్రధాన కార్యదరర్శులు రాళ్లబండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, ఎంగిలి లక్ష్మణ్ ,యాట వెంకట్, ఎదగని సంతోష్, గౌటి రాజేష్,మంగు నరసింహారావు, కానుకుంట్ల రమేష్ దాసరి స్వామి, ఉషా కిరణ్, కొలిచెలిమా మల్లికార్జున్,గీస కొండల్, ఎర్రబెల్లి నాగరాజు, తుమ్మల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.


# జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల మనిషి రాజన్న




**తెలంగాణ ముచ్చట్లు :** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారం వి,వి,ఆర్ గార్డెన్ లో ట్రినిటీ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ నియమ నిబంధనల గురించి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ భద్రత నియమాలు పాటిస్తే, బాధ్యతగా వ్యవహరిస్తే జీవితం సంతోషంగా కొనసాగుతుంది అని అన్నారు. ఓవర్ స్పీడ్ వెళ్లకుండా ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా తమ వేగాన్ని కంట్రోల్ చేస్తూ జీవనం సాగిస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్, టౌన్ సిఐ మన్మధ కుమార్, గాంధీకి గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్య,స్థానిక కౌన్సిలర్ కాసర్ల మంజుల, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కృష్ణారావు,ఉజ్జిని మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం


**తెలంగాణ ముచ్చట్లు :**
భారతీయ జనతా పార్టీ ఓబీసీ పట్టణ అధ్యక్షులు కట్కమోజు ఉషాకిరణ్ గారి ఆధ్వర్యంలో బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మరియు ఓబీసీ జిల్లా అధ్యక్షులు దుర్గా పతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీల్లో భాగంగా కామారెడ్డి బహిరంగ సభలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికలవేళ హామీలు ఇచ్చి



తుంగలో తొక్కిందని రేవంత్ సర్కారు ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని కామారెడ్డి బిసి డిక్లరేషన్లు వెంటనే అమలుపరచుకుంటే బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి ఉద్యమం చేపట్టి బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పదరాజు ఉమా శంకర్ రావు, నీలం రమేష్, ఆకుతోట రాము, పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరామ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, పెంట బోయిన నాగరాజు, ఎదగని సంతోష్, వంతు సన్నీ, దాసరి స్వామి, ఉషా కిరణ్, కొలిచెలిమా మల్లికార్జున్,గీస కొండల్, ఎర్రబెల్లి నాగరాజు, తుమ్మల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పతంగుల కోసం చైనా మాంజా వాడకం ప్రమాదకరం.

- జిల్లాలో చైనా మాంజా వాడకం నిషేదం.
- నిబంధనలకు విరుద్ధంగా విక్రయించిన వినియోగించిన చర్యలు.
- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.



**తెలంగాణ ముచ్చట్లు :**
పతంగులు ఎగరవేయడానికి వాడే చైనా మాంజా వలన ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారు తెలిపినారు.
సంక్రాంతి సందర్భంగా జిల్లాలో చిన్నపిల్లలు, పెద్దలు సరద కొరకు ఎగరవేసే పతంగులకు నైలాన్, సింథటిక్ తో తయారు చేసినా చైనా మంజా వాడడం, వాడి పడేయడం వలన ప్రజలకు, పక్షులకు ప్రమాదాల వాటిల్లే అవకాశాలు ఉన్నాయని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ,ఎవ్వరయిన నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన, అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడుననని తెలిపారు. చైనా మంజా చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి ప్రజలకు మరియు జంతువులకు చుట్టుకుని ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఈ మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడిన డయల్ 100 కి గాని సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభ



**తెలంగాణ ముచ్చట్లు :**
తేదీ జనవరి 11 2025న ఠాగూర్ ఆడిటోరియం ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాదులో జరిగే సభను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ పోస్టర్ ఆవిష్కరణ నాగార్జున సాగర్ డివిజన్ మాదిగ ఉద్యోగుల సమైక అధ్యక్షుడు ఆడపు శివకుమార్ గారు ఆవిష్కరించారు. భారత సమాజంలో వివక్షత లేని సమాజం కోసం గత 30 సంవత్సరాలుగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు విషయంలో వివక్షత చూయిస్తుందని. అందుకొరకు మాదిగ విద్యావంతులు మేధావులు సబ్బండ కులాలు ఎస్సీ ఉప కులాలు అందరూ ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ కంభంపాటి లక్ష్మణ్ ,మేదరి దేవేందర్ ,యాచారం రాము మరియు మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన...ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు

## శ్రీ మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన...ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు



**తెలంగాణ ముచ్చట్లు :**
ఐనవోలు మండల కేంద్రంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారితో కలిసి ఐనవోలు జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు గారు సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కకాతియుల కాలం నాటి నుండి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐనవోలు జాతర నిర్వహించడం జరుగుతుంది కనుక ఐనవోలు జాతర నిర్వహణలో భాగంగా శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొనుటకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా భక్తుల కోసం చేసే ఏర్పాట్ల పై వివిధ శాఖల అధికారులతో స్థానిక ఎమ్మెల్యే నాగరాజు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.
తెలంగాణ రాష్ట్రంలోనే మేడారం జాతర తర్వాత అతి పెద్ద జాతర మన ఐనవోలు జాతర.
మన ఐనవోలు జాతరకు తెలంగాణ రాష్ట్ర నలుమూలాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.
అందులో భాగంగా ట్రాఫిక్ నిర్వహణ , పారిశుధ్య నిర్వహణ ప్రతిదీ పెర్ఫెక్ట్ గా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాత్రికేయులకు సంబంధించిన నూతన సంవత్సరం-2025 క్యాలండర్ ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమములో టెస్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు,వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మరియు కూడా వైస్ చైర్మన్ మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువ పనులను సత్వరమే పూర్తి చేసి గోదావరి జలాలను రప్పించాలి

## -తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు :**
గత 20 ఏళ్లుగా నత్తనడకన నడుస్తున్న బునాదిగాని కాలువ పనులను సత్వరమే పూర్తి చేసి గోదావరి నదీజలాలను అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఆత్మకూరు (ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామంలో రైతు సంఘం సభ్యత్వం చేర్పించారు. వారి సమస్యలను తెలుసుకొని చంద్రారెడ్డి మాట్లాడుతూ బీబీనగర్ మండలం మక్త అనంతారం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 91 కిలోమీటర్ల పొడవున సాగే ఈ బునాదిగాని కాలువ పనులు గత 20 ఏళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతో నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ఇప్పటికే తవ్విన కాలువ సామర్థ్యాన్ని పెంచాలని ఎప్పుడో నిర్ణయం తీసుకున్నప్పటికీ అందుకు కావలసిన నిధులు మంజూరు చేయకపోవడం వల్ల పనులు పూర్తి కాలేదన్నారు. కాంగ్రెస్ రెండు టర్ములు, టిఆర్ఎస్ రెండు టర్ములు, ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కాలువ పనులను పూర్తి చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఇట్టి కాలువకు నిధులు మంజూరైనవని ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు పాలాభిషేకాలు చేసినారే తప్ప కాలువలో తట్టెడు మట్టి తీయలేదన్నారు. ఇట్టి కాలువ వల్ల బీబీనగర్, భువనగిరి, వలిగొండ, మోటకొండూర్, ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. బస్వాపురం రిజర్వాయర్ లోకి వచ్చే గోదావరి నదీజలాలను తుర్కపల్లి మండలం సంగ్యా తండ నుండి డైవర్షన్ కాలువ ద్వారా వడపర్తి కత్వలోకి మళ్లించి షామీర్పేట్ వాగు నుండి అనాజిపురం చెరువులోకి రప్పించడం ద్వారా ఈ ప్రాంత రైతాంగం గోదావరి జలాలతో సాగు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి నియోజకవర్గాలకు సంబంధించిన ముగ్గురు ఎమ్మెల్యేలు మరియు భువనగిరి ఎంపీ అందరూ అధికార పార్టీకి సంబంధించిన వారే అయినప్పటికీ ఎందుకు పనులు పూర్తి చేయట్లేదో సమాధానం చెప్పాలన్నారు. ఈ కాలువ పూర్తి కావడం వల్ల వేలాది ఎకరాల భూమి సాగులోకి వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. తక్షణమే కాలువ పనులు పూర్తి చేయాలని, లేదంటే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా నాయకులు వేముల బిక్షం, రైతు సంఘం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి, మండల నాయకులు నాయిని రాంరెడ్డి, తుమ్మల సత్యనారాయణరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, కొమ్ము ఎల్లయ్య, రేసు యాదిరెడ్డి, లోడి గోపాల్, మధుసూదన్ రెడ్డి, జమ్ముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మంచిగా చదివి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి.....

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి......

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**తెలంగాణ ముచ్చట్లు :**
మంచిగా చదివి సమాజం లో గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉపాధ్యాయులకి సూచించారు. పదవ తరగతి విద్యార్థులకి ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని అలాగే వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,చదువు లో వెనుకబడిన విద్యార్థులు కుంగి పోకుండా బాగా చదివి ఉత్తీర్ణులు అయ్యే విధంగా ప్రయత్నించాలని ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యం అవుతదని సూచించారు.
9 వ తరగతిలో కలెక్టర్ విద్యార్థుల తెలుగు చూచిరాత కాపీ లలో రైటింగ్ మంచిగా రాస్తున్నారని



మెచ్చుకున్నారు.పలువురు విద్యార్థులతో తెలుగు పాఠం చదివించగా విద్యార్థులు బాగా చదవటంతో అభినందించారు. గ్రౌండ్ లో మాక్ డ్రిల్ ప్రాక్టీస్ చేస్తున్న ఆరవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చట్టిస్తు మధ్యాహ్నం భోజనం మంచిగా పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఏమైనా అత్యవసర సమస్యలు ఉంటే తెలియపర్చాలని ఉపాధ్యాయులకి సూచించారు. ఈ కార్యక్రమం లో యం ఈ ఓ శాంతయ్య, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, నర్సయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# సినిమా




## "బాలకృష్ణ గారి కెరీర్ లో గుర్తుండిపోయే చిత్రం డాకు మహారాజ్":





వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి మరో వైవిధ్యభరితమైన చిత్రం 'డాకు మహారాజ్'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. విడుదల తేదీ దగ్గర పడటంతో ప్రచార కార్యక్రమాలలో మరింత జోరు పెంచిన చిత్ర బృందం, తాజాగా పాత్రికేయుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు బాబీ కొల్లి, కథానాయికలు ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "జనవరి 9న అనంతపురంలో భారీ ప్రీ ఈలీజ్ ఈవెంట్ ని ప్లాన్ చేశాం. 'డాకు మహారాజ్' సినిమాని తెలుగునాట కావాల్సినన్ని థియేటర్లలో భారీగా విడుదల చేస్తున్నాం. యూఎస్ లో కూడా భారీ స్థాయిలోనే విడుదల ఉంటుంది. అక్కడ బుకింగ్స్ బాగున్నాయి. తెలుగుతో పాటు తమిళ్ లోనూ జనవరి 12న విడుదలవుతోంది. 'డాకు మహారాజ్'తో ఈ సంక్రాంతికి ఘన విజయం సాధిస్తామనే నమ్మకం ఉంది. సినిమాలో యాక్షన్ సన్నివేశాలు బాగుంటాయి. ఈ సినిమా నేను చూసి నమ్మకంగా చెబుతున్నాను. 'డాకు మహారాజ్' చిత్రం అసలు నిరాశ పరచదు. బాలకృష్ణ గారి కెరీర్ లో గుర్తుండిపోయే సినిమాల్లో ఒకటిగా నిలుస్తుంది." అన్నారు. దర్శకుడు బాబీ మాట్లాడుతూ, "మొదటి నుంచి బాలకృష్ణ గారిని కొత్తగా చూపించాలనే ఉద్దేశంతో, ప్రతి విషయంలో వైవిధ్యం చూపిస్తూ ఎంతో జాగ్రత్తగా ఈ సినిమాని రూపొందించాం. ప్రచార చిత్రాలకు బాలకృష్ణ గారి అభిమానులు, ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. దాంతో సినిమా విజయం పట్ల మాకు మరింత నమ్మకం పెరిగింది. అలాగే 'డాకు మహారాజ్' చిత్రం రాబోయే రోజుల్లో పలు సినిమాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని బలంగా నమ్ముతున్నాను. బాలకృష్ణ గారి అభిమానులకు ఒక మెమరబుల్ ఫిల్మ్ ఇవ్వాలనేది నాగవంశీ గారి డ్రీమ్. అందుకు తగ్గట్టుగానే సరికొత్తగా ఉండేలా, ఒక మంచి సినిమాని తీశాము. ఇందులో ఐదు యాక్షన్ సీక్వెన్స్ లు ఉంటాయి. ప్రతి సీక్వెన్స్ అభిమానులకు ఎంతో హై ఇస్తుంది. యాక్షన్ తో పాటు మంచి వినోదం, హత్తుకునే భావోద్వేగాలతో కుటుంబ ప్రేక్షకులు మెచ్చేలా ఈ సినిమా ఉంటుంది." అన్నారు. ప్రగ్యా జైస్వాల్ మాట్లాడుతూ, "ఈరోజు నాకు చాలా చాలా సంతోషంగా ఉంది. ట్రైలర్ కు ఇంతటి అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు కృత్ఞతలు. మీరు మా సినిమాపై చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న థియేటర్లలో విడుదలవుతున్న ఈ సినిమాని మీకు ఎప్పుడెప్పుడు చూపిస్తామా అని ఎంతగానో ఎదురుచూస్తున్నాం. జనవరి 12న నా పుట్టినరోజు. ఈ చిత్ర విజయాన్ని నా పుట్టినరోజు కానుకగా అందిస్తారని కోరుకుంటున్నాను. ఈ చిత్రంలో గుర్తుండిపోయే మంచి పాత్రను పోషించాను. " అన్నారు. కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ, "ట్రైలర్ మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. సినిమా చాలా భిన్నంగా ఉంటుంది. ఈ చిత్రంపై నాకు చాలా నమ్మకం ఉంది. నా సినీ ప్రయాణంలో ఈ చిత్రం ప్రత్యేకంగా నిలుస్తుందని నమ్మకంగా ఉన్నాను. జనవరి 12 కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నాను. ఈ చిత్రం మీ అందరికీ ఖచ్చితంగా నచ్చుతుంది." అన్నారు.

# మీరూ చీకట్లో మొబైల్ ఫోన్స్ వాడుతున్నారా?



చాలా మంది ఉదయం నిద్రలేవగానే చేసే మొదటిపని, రాత్రి నిద్రకు ముందు చేసే చివరి పని మొబైల్ ఫోన్ చూడటం. నేటి కాలంలో ఈ చర్య సర్వసాధారణమై పోయింది. చీకట్లో మొబైల్ ఫోన్లను వాడే ట్రెండ్ రోజురోజుకూ పెరుగుతోంది. రోజువారీ పనులు ముగిశాక, మొబైల్ ఫోన్ మీద కన్ను వేయకపోతే చాలా మందికి నిద్ర పట్టదు. నిజానికి, ఇలా రాత్రిపూట చీకట్లో మొబైల్ ఫోన్ ఉపయోగించడం ప్రమాదకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది కళ్లపై తీవ్ర ప్రభావం చూపుతుందట.రాత్రి పడుకునే ముందు సోషల్ మీడియాను స్క్రోల్ చేయడం, ఈమెయిల్ చెక్ చేయడం, మొబైల్ ఫోన్‌లో వీడియోలు చూడడం దాదాపు సర్వసాధారణమైపోయింది. చీకటిలో ఫోన్‌ని ఉపయోగించడం వల్ల కళ్లపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. చీకటిలో ఫోన్ చూస్తున్నప్పుడు, ప్రకాశవంతమైన కాంతి కళ్లపై పడుతుంది. ఇది కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా మెదడు, నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది.

చీకట్లో మొబైల్ ఫోన్ వాడటం వల్ల కలిగే నష్టాలు ఇవే..

బ్లూ లైట్ వల్ల చెడు ప్రభావాలు

ఫోన్ వంటి ఇతర డిజిటల్ పరికరాల ద్వారా వెలువడే నీలి కాంతి కళ్ల రెటీనాపై ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఇది కంటి అలసట, డ్రై ఐ సిండ్రోమ్, దృష్టి క్షీణతకు దారితీస్తుంది. కాబట్టి రాత్రిపూట లైట్లు లేకుండా చీకటిలో కూర్చొని ఫోన్ ఉపయోగించడం సరికాదు.కంటి చూపు మందగించడం

చీకట్లో ఎక్కువ సేపు మొబైల్ ఫోన్లు వాడటం వల్ల కంటి చూపు మందగించే అవకాశాలు ఎక్కువ. ఇది కాకుండా తలనొప్పి, కంటి చికాకు కూడా సంభవించవచ్చు. ఇది కళ్ళకు అస్సలు మంచిది కాదు. ఫలితంగా చూపు కోల్పోయే ప్రమాదం ఉంది.

నిద్రపై ప్రభావం

ఫోన్ నుంచి వెలువడే నీలి కాంతి నిద్రకు అవసరమైన మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి అంతరాయం కలిగిస్తుంది. దీనివల్ల నిద్ర నాణ్యత తగ్గుతుంది. నిద్రలేమికి దారి తీస్తుంది.

డిజిటల్ ఐ స్ట్రెయిన్

ఫోన్ స్క్రీన్‌ని నిరంతరం చూడటం వల్ల కళ్లు ఒత్తిడికి గురవుతాయి. దీనిని డిజిటల్ ఐ స్ట్రెయిన్ అంటారు. చూపు మందగించడం, కళ్లలో నీళ్లు కారడం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఈ సమస్యలన్నింటి నుంచి బయటపడాలంటే రాత్రి చీకటిలో ఫోన్ వాడటం మానేయాలి. ఏదైనా ముఖ్యమైన పని అయితే ఫోన్‌ని ఉపయోగిస్తున్నప్పుడు స్క్రీన్ బ్రైట్‌నెస్‌ను తగ్గించవచ్చు. లేదంటే స్క్రీన్‌పై బ్లూ లైట్ ఫిల్టర్‌ను ఆన్ చేయవచ్చు. అంతేకాకుండా, ప్రతి వ్యక్తి 20-20-20 సూత్రాన్ని అనుసరించాలి. అంటే ప్రతి 20 నిమిషాల తర్వాత కంటికి 20 సెకన్ల పాటు విరామం ఇస్తూ 20 అడుగుల దూరాన ఉండే వస్తువులను చూసే ప్రయత్నం చేయాలి. అలాగే నిద్రపోవడానికి కనీసం 1 గంట ముందు ఫోన్ ఉపయోగించడం మానేయాలి. కంటి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి రెగ్యులర్‌గా చెకప్ చేసుకోవాలి.

# సూపర్ ఫీచర్స్‌తో నయా ఫోన్ రిలీజ్ చేసిన రెడ్‌మీ.



ఎంఐ కంపెనీ 2025వ సంవత్సరంలో తన మొదటి స్మార్ట్‌ఫోన్‌గా రెడ్‌మీ 14సీని మార్కెట్లో విడుదల చేసింది. ఈ ఫోన్ రెడ్ మీ 13 సీ సక్సెసర్‌గా లాంచ్ చేస్తున్నారు. ఈ ఫోన్ ధర రూ. 9,999గా ఉంది. ఈ ఫోన్ స్నాప్‌డ్రాగన్ 4 జనరేషన్ 2 చిప్‌సెట్‌తో ఆధారంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఈ ఫోన్‌లో 5160 ఎంఏహెచ్ బ్యాటరీ అందరినీ ఆకట్టుకుంటుంది. ఫోటోలు, వీడియోల కోసం 50 మెగాపిక్సెల్ కెమెరా కూడా ఆకట్టుకుంటుంది. ఈ ఫోన్ ఇప్పటికే మార్కెట్లో ఉన్న వీవో టీ3ఎక్స్ 5జీ స్మార్ట్‌ఫోన్‌కు గట్టి పోటీని ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. రెడ్‌మీ 14సీ మూడు వేరియంట్లలో లాంచ్ చేశారు. ఈ ఫోన్ దీని ప్రారంభ ధర రూ. 9,999గా ఉంది. 4 జీబీ ం 64 జీబీ స్టోరేజ్‌తో వనిల్లా వేరియంట్ ధర రూ. 9,999గా నిర్ణయించారు. 4జీబీ ం 128 జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ. 10,999గా ఉంటే 6జీబీ ం 128 జీబీ స్టోరేజ్ ఆప్షన్‌తో దాని వేరియంట్ ధర రూ. 11,999గా నిర్ణయించారు. ఈ ఫోన్ సేల్ జనవరి 10 నుంచి ప్రారంభం కానుంది. ఈ ఫోన్‌ను ఎంఐ కంపెనీ అధికారిక వెబ్‌సైట్, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుండి కొనుగోలు చేయవచ్చు. ఈ ఫోన్ 18 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్‌ని సపోర్ట్ చేస్తుంది. అలాగే ఈ ఫోన్‌తో పాటు 33 వాట్స్ ఛార్జర్‌ను కూడా అందిస్తుంది. ముఖ్యంగా అధునాతన ఏఐ ఫీచర్లు ఆకట్టుకుంటాయిన ఎంఐ ప్రతినిధులు చెబుతున్నారు.

రెడ్‌మీ 14సీ 5 జీ ఫోన్‌ను లాంచ్ కొద్ది రోజుల ముందు వివో తన ప్రసిద్ధ టీ3ఎక్స్ 5జీ స్మార్ట్‌ఫోన్ ధరను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు భారతదేశంలో వివో టీ3ఎక్స్ ధరను రూ. 1,000 తగ్గించింది. ఈ ఫోన్ ప్రారంభ ధర రూ. 12,499గా ఉంది. వివో టీ3 ఎక్స్ స్నాప్ డ్రాగన్ 6 జనరేషన్ 1 చిప్‌సెట్‌తో వస్తుంది. ఈ ఫోన్‌లో 6,000 ఎంఏహెచ్ బ్యాటరీని కలిగి ఉంది. ఈ ఫోన్ 44 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో వస్తుంది. ఈ ఫోన్‌లోని ప్రైమరీ కెమెరా 50-మెగాపిక్సెల్. ఈ ఫోన్‌లో ఫోటోగ్రఫీ, వీడియో కోసం డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ ఉంది.

# కొత్త సంవత్సరంలో పాక్‌కు దెబ్బ మీద దెబ్బ..



కొత్త సంవత్సరం (2025) పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు అచ్చిరావడం లేదు. దక్షిణాఫ్రికా చేతిలో 0-2 తేడాతో టెస్ట్ సిరీస్ కోల్పోయి ఢీలా పడిన పాకిస్థాన్‌కు మరో షాక్ తగిలింది. స్లో ఓవర్ రేట్ కారణంగా పాక్ క్రికెట్ జట్టుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (%×జజ%) భారీ జరిమానా విధించింది. పాక్ జట్టు సభ్యులందరికీ మ్యాచ్ ఫీజులో 25శాతం కోత విధించింది. దీంతో పాటు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 5 పాయింట్లను తగ్గించింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా పాక్ ఇలా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది.రెండో టెస్ట్ మ్యాచ్‌లో పాక్ ఏకంగా 10 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ఈ మ్యాచ్ పూర్తయ్యే సమయానికి పాకిస్థాన్ జట్టు ఐదు ఓవర్లు తక్కువగా వేసింది. దీంతో మ్యాచ్ రిఫరీ రిచర్డ్‌సన్ పాక్ జట్టుకు జరిమానా విధించినట్లు ఐసీసీ ఓ ప్రకటనలో పేర్కొంది. పాకిస్థాన్ జట్టు కెప్టెన్ షాన్ మసూద్ జరిమానాను అంగీకరించినట్లు ఐసీసీ పేర్కొంది.ఐసీసీ నిబంధనల ప్రకారం ఆటగాళ్లు.. నిర్ణీత గడువులోగా బౌలింగ్ చేయనిపక్షంలో ఆ ఓవర్‌కు వారి మ్యాచ్ ఫీజులో 5 శాతం కోత విధిస్తారు. అంతేకాకుండా డబ్ల్యూటీసీ పాయింట్లను కూడా తగ్గిస్తారు. ఇలా మొత్తం మ్యాచ్‌లో పాకిస్థాన్ ఏకంగా 5 ఓవర్లు ఆలస్యంగా వేసినందువల్ల ఆటగాళ్లందరి మొత్తం ఫీజులో 25శాతం కోత విధించారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Sri Arun Offcet Press. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu, "Mail I'd: telanganamuchatlu@gmail.com.